నెరవేరని ప్రభుత్వ లక్ష్యం!

- అస్తవ్యస్తంగా రాష్ట్రీయ బాల్య స్వాస్థ్య కార్యక్రమం
- నామమాత్రంగా విధులకు హాజరవుతున్న డాక్టర్లు
- ఏఎన్ఎం, ఫార్మసిస్ట్‌లే వైద్యులు



మర్రిగూడ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్రీయ బాల్య స్వాస్థ్య కార్యక్రమం(ఆర్‌బీఎస్‌కె) లక్ష్యం మర్రిగూడ మండలంలో నెరవేరడం లేదు. వైద్యులు విధులకు సక్రమంగా హాజరుకాకపోవడంతో విద్యార్థులకు వైద్యం సక్రమంగా అందడం లేదు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 6 నెలల నుంచి 6 సంవత్సరాల వరకు, ప్రభుత్వ పాఠశాలలో 6–15 సంవత్సరాల వరకు, ఇంటర్మీడియట్ కళాశాలల్లో 18 సంవత్సరాలు లోపు విద్యనభ్యసించే విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై అధ్యయనం చేసి రోగాలను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బీఎస్‌కె(రాష్ట్రీయ బాల్య స్వాస్థ్య కార్యక్రమం)ను 2016 సంవత్సరంలో ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా మర్రిగూడ మండలంతోపాటు సమీప మండలాల్లోని అంగన్‌వాడీ పాఠశాలల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు రెండు టీంలను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క టీంలో ఇద్దరు డాక్టర్లు (స్త్రీ, పురుష), ఫార్మసిస్ట్, ఏఎన్ఎం నలుగురు చొప్పున టీంగా ఉండి విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. వీరిని ప్రభుత్వం కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమించింది. ఏ–టీంలో ఇద్దరు వైద్యులు ప్రస్తుతం కంటి వెలుగులో పాల్గొంటున్నారు. బీ–టీంలో ఒక వైద్యురాలు మెటర్నరీ లీవ్‌లో ఉన్నారు. ఆ టీంలో కేవలం ఫార్మసిస్ట్, ఏఎన్ఎంలే తమ విధులకు హాజరై విద్యార్థుల జాబితాను నమోదు చేసుకుని వస్తున్నారు. కానీ వైద్య పరీక్షలు నిర్వహించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

ప్రతిరోజు 120 మందికి స్క్రీనింగ్

ఒక్కో టీం ప్రతిరోజు 120 మంది చిన్నారులకు స్క్రీనింగ్ చేసి వారి ఆరోగ్య స్థితిగతులపై పూర్తి డేటా సేకరించాలి. అంగన్‌వాడీ కేంద్రాలకు ఏడాదికి రెండుమార్లు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఏడాదికి ఒక్కసారి చొప్పున వీరు వైద్య పరీక్షలు నిర్వహించాలి. మర్రిగూడ, నాంపల్లి, చింతపల్లి, నల్లగొండ మండలాల్లో నిర్ణయించిన పాఠశాలల్లో స్క్రీనింగ్ నిర్వహించాలి.

అనుమతులు లేకుండా గైర్హాజరు.....

ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలకు వేసవి సెలవులు కావడంతో అంగన్‌వాడీ కేంద్రాలు మాత్రమే పని చేస్తున్నాయి. ఈ ఆర్‌బీఎస్‌కేలో పనిచేస్తున్న వారిలో ఒక్కరు వచ్చినా రిజిస్టర్‌లో అందరి సంతకాలు చేస్తూ వంతుల వారీగా ఆస్పత్రికి వస్తున్నారు. ఉన్నతాధికారులకు సమాచారం అందించకుండానే విధులకు గైర్హాజరు అవుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

సమయం, సమాచారం ఉండదు..

ఆర్‌బీఎస్‌కె టీం సభ్యులు ఉదయం 10.30 దాటినా రాకపోవడం, 12.30లోపే వెళ్లడం షరా మామూలుగా మారింది. మండలంలోని వైద్యులు, ఎంఈఓలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లను ఆర్‌బీఎస్‌కె టీం సభ్యులు సమన్వయం చేసుకుంటూ పనిచేయాల్సి ఉంటుంది. కానీ ఈ టీంలు మాత్రం ఇష్టం వచ్చిన సెంటర్‌కు సమాచారం ఇవ్వకుండానే వెళ్లి వివరాలు నమోదు చేసుకోని చేతులు దులుపుకుటుంన్నారని ఆయా కేంద్రాల వారు పేర్కొంటున్నారు. ఈ వాహనాలకు జీపీఎస్ సౌకర్యం ఉన్నప్పటికీ అధికారుల పర్యవేక్షణ కొరవడిందని చెప్పాలి. పేద విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన పథకం లక్ష్యం నెరవేరేలా ఉన్నతాధికారులు పని చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పేర్లు రాసుకుని వెళ్లారు

అంగన్‌వాడీ కేంద్రానికి ఇద్దరు వచ్చి పిల్లలు ఎంతమంది ఉన్నారో వారి వివరాలు కావాలని అడిగి పేర్లు రాసుకుని వెళ్లిపోయారు. ఏ ఒక్క పిల్లవాడికి కూడా వైద్య పరీక్షలు చేయలేదు.

– పి.ముత్తమ్మ, అంగన్‌వాడీ ఆయా, మర్రిగూడ సెంటర్–2

ఆరోపణలు రుజువైతే చర్యలు తప్పవు

ఏ సెంటర్‌కు వెళ్లినా విద్యార్థులను కచ్చితంగా స్క్రీనింగ్ చేయాలి. డాక్టర్ లేని టీంకు డాక్టర్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. విధులకు సక్రమంగా హాజరు కావడం లేదనే ఆరోపణలు రుజువైతే చర్యలు తప్పవు.

– కిరణ్, ఆర్‌బీఎస్‌కె జిల్లా ఇన్‌చార్జ్

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం



శంకుస్థాపన చేస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల : నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. చిట్యాల మండలం తాళ్లవెల్లెంల గ్రామంలో పదిహేను లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, జనగాం నర్సింహగౌడ్, కొలను వెంకటేష్‌గౌడ్, సుంకరి యాదగిరిగౌడ్, కట్ట యాదగిరి, బత్తుల వెంకటయ్య, కొమ్మగోని భిక్షం, మాదగోని సాయిరత్న, మాలిగ నర్సింహ, బత్తుల లింగస్వామి, నల్లబెల్లి రమేష్, నక్క కృష్ణ పాల్గొన్నారు.

ఎగుమతులు వేగవంతం చేయాలి



నకిరేకల్ : మంగళపల్లి కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న దైద రవీందర్

నకిరేకల్ : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఎగుమతులను వేగవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నేత దైద రవీందర్ అధికారులను కోరారు. మంగళపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. ధాన్యం నిల్వలు పేరుకుపోతున్నందున రైతులకు ఇబ్బందులు కలగకుండా లారీలను ఏర్పాటుచేసి వెంటనే ఎగుమతులు చేయాలన్నారు. ఆయన వెంట సందినేని వెంకటేశ్వరరావు, సుమన్ రావు, యూసఫ్, అబ్దుల్, మజీద్ వంటిపాక నక్షత్, పందిరి సతీష్ తదితరులు ఉన్నారు.



చండూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాశులను పరిశీలిస్తున్న బండ శ్రీశైలం

చండూరు : కొనుగోలు కేంద్రాల్లో కాంటా వేసిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. శనివారం చండూరు మార్కెట్‌కు వచ్చిన వరి ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంటా వేయకపోవడంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ధాన్యం త్వరగా దిగుమతి చేసుకోవాలి



ఉప్పలపహాడ్‌లో రైస్ మిల్లును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

కేతేపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి లారీల్లో తీసుకొచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు త్వరగా దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామంలోని చాముండేశ్వరీ రైస్‌మిల్లులో ధాన్యం దిగుమతుల తీరును శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం దిగుమతుల్లో ఆలస్యం కాకుండా చూడాలన్నారు. అవసరమైతే హమాలీల సంఖ్యను పెంచుకోవాలని మిల్లు యజమానికి సూచించారు. నాణ్యత పేరుతో తరుగు తీస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

శివారు ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం



మురుగు కాల్వను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రమణాచారి

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణ శివారు ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తామని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. శనివారం పట్టణంలోని 7వ వార్డు మారుతినగర్‌లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ విలీన ప్రాంతాల్లో నీటి వసతితోపాటు డ్రెయినేజీ, సీసీ రోడ్లు నిర్మించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. త్వరలోనే అమృత్ పథకం 2.0 కింద అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మారగోని భవాని గణేశ్, మున్సిపల్ డీఈ వెంకన్న, ఏఈలు రవీందర్, దిలీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వార్డులో చెత్త సేకరణ కేంద్రాలు



మాట్లాడుతున్న కమిషనర్ రమణాచారి



హాజరైన ఉద్యోగులు

నల్లగొండ టూటౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతి వార్డులో పొడి చెత్త సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ్ షెహర్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. వార్డులో ఏర్పాటు చేసే పొడి చెత్త కేంద్రాలకు ఇంటి నుంచి వెలువడే పాత పుస్తకాలు, పాత దుస్తులు, ప్లాస్టిక్ వస్తువులను అందించాలని అన్నారు. ఈ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఈఈ రాములు, పర్యావరణ ప్రేమికుడు సురేష్ గుప్తా, వార్డు ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఫార్మా వ్యతిరేక దీక్షలు



దీక్షలో కూర్చున్న అఖిలపక్ష నాయకులు

మునుగోడు : ప్రజల ప్రాణాలకు హాని కలిగించే ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేసి, మునుగోడు ప్రాంత ప్రజల ప్రాణాలు కాపాడాలని ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ పనులు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారం 23వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ ఫార్మా కంపెనీ ప్రారంభమైతే వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘం సభ్యులు నందిపాటి వెంకన్న, కోనేటి భూమయ్య, అంజయ్య, రాములు, యాదగిరి, నర్సింహ, సుదర్శన్, ఆర్. నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

'పోలీసులపై చర్యలు తీసుకోవాలి'

నల్లగొండ టూటౌన్ : ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా యూనివర్సిటీ పేరుతో అడ్మిషన్లు తీసుకుంటున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని పోరాడుతున్న ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీని తీవ్రంగా కొట్టిన ఏసీపీ శివమారుతి, సీఐ నారాయణరెడ్డి, కానిస్టేబుల్ తులసిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ పట్టణంలోని ఏబీవీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక మహిళ అని కూడా చూడకుండా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీని పోలీసులు తీవ్రంగా కొట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. సంబంధిత పోలీసులపై చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏబీవీపీ నాయకులు జయేందర్, వంశీ, శివరెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల వేతనం పెంచాలి

చిట్యాల : ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల వేతనాన్ని రోజుకు రూ.600లకు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెలిమినేడు గ్రామంలో ఉపాధి హామీ పథకం సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం వివరాలు, కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పనులు చేసేచోట మెడికల్ కిట్లు, కూలీలకు నీడ, మంచినీటి సౌకర్యాలతోపాటు పనిముట్లు అందజేయాలన్నారు. వేతనాలు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్రూరి శ్రీనివాస్, పంది నరేష్, అర్రూరి శంభయ్య, అర్రూరి నర్సింహ, నాతి వెంకట్రామయ్య, ఏడుకొండల బసవయ్య, అండాలు, పద్మ, యాదమ్మ, సుశీల, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు



నల్లగొండలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద స్వీట్లు పంచుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

నల్లగొండ : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఓబీసీ, ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో గడియారం సెంటర్లో బాణాసంచా కాల్చి స్వీట్లు తినిపించుకున్నారు. ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లాపల్లి పరమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్, అల్లి సుభాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో..

కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో నల్లగొండలోని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. పీసీసీ అధికార ప్రతినిధి ఇంతియాజు, కౌన్సిలర్ బొజ్జ శంకర్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు పాల్గొన్నారు.

చిట్యాల : కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో చిట్యాలలో డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు ఆధ్వర్యంలో శనివారం సంబరాలు జరుపుకున్నారు. గార్లపాటి చంద్రశేఖర్, యేసురత్నం, బోడ శ్రీను, పాల శివ పాల్గొన్నారు.

నకిరేకల్‌లో కాంగ్రెస్ సంబరాలు

నకిరేకల్ : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంపై శనివారం నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, జటంగి వెంకటనర్సయ్య, పన్నాల రాఘవరెడ్డి, ఎంపీటీసీ గోలి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో శనివారం స్థానిక వట్టిపల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి బాణసంచా పేల్చి స్వీట్లు పంచారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సిరిపంగి శ్రీనివాస్, మలిగిరెడ్డి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో విజయోత్సవ ర్యాలీ

నార్కట్‌పల్లి : కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో శనివారం నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో నల్లగొండ ఎక్స్ రోడ్డు వద్ద విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. వడ్డె భూపాల్‌రెడ్డి, భరత్ గౌడ్, రాంరెడ్డి, నర్సింహ, నరేందర్, సుధాకర్‌రెడ్డి, యాదిరెడ్డి పాల్గొన్నారు.

కేతేపల్లి : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. జతంగి వెంకటనర్సయ్య యాదవ్, మంగమ్మ, సాయిరెడ్డి, అంతయ్య, భిక్షం, రవికుమార్ పాల్గొన్నారు.

మునుగోడులో..

మునుగోడు : కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంపై మునుగోడులో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్ మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, అనిల్‌గౌడ్, సూర్యప్రకాష్, గోసుకొండ స్వామి, నక్క వెంకన్న, దోటి వెంకటేశ్వర్లు, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

చండూర్ : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై చండూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భాస్కర్, కల్లెట్ల మారయ్య సాగర్, వంగూరు యాదయ్య, సయ్యద్ జావిద్, నరసింహ, చొప్పరి లింగయ్య, దేవా, అశోక్ యాదవ్, శేఖర్, రవి సాగర్, నాగేంద్ర పాల్గొన్నారు.



మునుగోడులో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

దళిత కాలనీల్లో వసతులు కల్పించాలి

చిట్యాల : గ్రామాల్లోని దళిత కాలనీల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో శనివారం జరిగిన పీఆర్‌పీఎస్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వసతులు లేక దళితులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతి గ్రామంలోని దళిత కాలనీలో కమ్యూనిటీ హాల్, వాటర్ హెడ్ ట్యాంకు, అంగన్‌వాడీ కేంద్రం, హరితహారం చెట్ల పెంపకం, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో బెల్లపు కిషన్, రెడ్డిమళ్ల నర్సింహ, మేడి సంతోష్‌కుమార్, నూనె శ్రీకాంత్, కంచి లక్ష్మయ్య, బొప్పని ప్రకాష్, రాపోలు రంగయ్య, నూనె రాజు, తుంగ యాదగిరి, దాసరి శ్రవణ్‌కుమార్, చిట్టిమళ్ల శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

● మూణ్నాళ్ల ముచ్చటేనా !





నీలగిరి పట్టణ ఆధునీకరణలో భాగంగా ఇటీవల మర్రిగూడ జంక్షన్ వద్ద ఆహ్లాదం కోసం పలు రకాల బొమ్మలను ఏర్పాటు చేశారు. ప్రారంభించి ఆరు నెలలు కూడా కాకముందే మళ్లీ వాటిని తవ్వి తీసివేస్తున్నారు. సరైన ప్రణాళిక లేకుండా ఆధునీకరణ పనులు జరగడం విచారకరమని పలువురు విమర్శిస్తున్నారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ

నల్లగొండ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



హఫ్సా నిజామి



మేఘ సందేశ్



అభిలాష్

నల్లగొండ రూరల్ : సీబీఎస్ఈ పరీక్ష ఫలితాల్లో నల్లగొండ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు పాఠశాల యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హఫ్సా నిజామి 600 మార్కులకు గాను 561 మార్కులు, మేఘ సందేశ్ 558, అభిలాష్ 543, శాతం ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను డైనమిక్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు జగిని భీమయ్య, సెక్రటరీ డి.అమరేందరావు, కోశాధికారి పి వెంకట్‌నారాయణ అభినందించారు.

ఆత్మహత్యలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి



నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

మర్రిగూడ : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు కోడి భీమ్‌ప్రసాద్, మునుగోడు ఇన్‌చార్జ్ ఆందోజు శంకరాచారి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బైరి సోని చిత్రపటానికి వారు నివాళులర్పించారు. అనంతరం పలు పార్టీలకు చెందిన నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తదుపరి బీఎస్పీ మర్రిగూడ మండల అధ్యక్షుడిగా నాగిళ్ల మారయ్య, రాంరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడిగా వడ్డె స్వామికి నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లేటి రవీందర్, ఏర్పుల అర్జున్, గండు నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

పిచ్చి మొక్కలు తొలగించిన సిబ్బంది



పిచ్చి మొక్కలు తొలగించబడిన ట్రాన్స్‌ఫార్మర్

సాక్షి ఎఫెక్ట్..

మునుగోడు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట గల ట్రాన్స్‌ఫార్మర్‌తోపాటు హైలెవల్ విద్యుత్ వైర్లకు అల్లుకున్న పిచ్చి మొక్కలను శనివారం విద్యుత్ సిబ్బంది తొలగించారు. విద్యుత్ తీగలకు దట్టంగా పిచ్చి మొక్కలు, తీగలు అల్లుకుని ఉండడంతో శనివారం సాక్షి దినపత్రికలో అల్లుకున్న నిర్లక్ష్యం అనే కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు కింది స్థాయి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో వెంటనే పిచ్చి మొక్కలను తొలగించారు. దీంతో గాలి వీచిన సమయంలో వచ్చే మంటలు నిలిచిపోయాయి.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

మర్రిగూడ : మండల కేంద్రంలో వీఓఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శనివారం 27వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో గంటా మంజుల, పద్మ, జ్యోతి, శాంతి, భీంజి, సరిత, పురుషోత్తం, వనజ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

షార్ట్ టర్మ్ కోర్సులకు ఉచిత శిక్షణ

రామగిరి(నల్లగొండ): ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ నుంచి షార్ట్ టర్మ్ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని నల్లగొండలోని సిరి సర్వే అండ్ కంప్యూటర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ వి.కిరణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జూనియర్, సీనియర్ ల్యాండ్ సర్వేయర్, ఎం.ఎస్ ఆఫీస్, ఆటో కాడ్, ఫార్మసీ అసిస్టెంట్ 3 నెలల కాలపరిమితి గల కోర్సులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరంలో టెన్త్ ఉత్తీర్ణులయిన వారు వారు అర్హులని తెలిపారు. కోర్సు పూర్తి చేసిన తర్వాత ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. శిక్షణ పొందిన అభ్యర్థులు ఇంటర్ బోర్డ్ పరీక్ష ఫీజు చెల్లిస్తే సరిపోతుందని వెల్లడించారు. పూర్తి వివరాలకు 8008308063 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ వెంకటేశం

కనగల్ : మండల కేంద్రంలోని దేవరకొండ ప్రధాన రహదారి నుంచి కనగల్ మైలసముద్రం చెరువు వైపు వెళ్లే బాట అభివృద్ధి పనులను జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సహకారంతో సీడీపీ నిధులతో చెరువు బాట అభివృద్ధి పనులు ప్రారంభించామని తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



సోమేష్, అధ్యక్షుడు

నకిరేకల్ : పట్టణంలోని లయన్స్ సెంటినియల్ క్లబ్ వివిధ విభాగాలకు సంబంధించి నూతన కమిటీలను శనివారం క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ మోహన్‌రెడ్డి, కందాల పాపిరెడ్డి, జోన్ చైర్మన్ రావిరాల అశోక్ ఆధ్వర్యంలో ఎనుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా వంటిపాక సోమేష్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నం శ్రీనివాస్, కోశాధికారిగా కందాల ప్రేమ్‌నాథ్‌రెడ్డి ఎన్నికయ్యారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

నార్కట్‌పల్లి : మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ సైదాబాబా అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అనుమతులు లేని ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయకూడదని అన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు తిరిగితే వారిపై పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. దుకాణదారులు, వ్యాపారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలను అరికట్టవచ్చన్నారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రూపని నర్సమ్మ(75), జన్నపాల పెంటమ్మ(70) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి ఒక్కో కుటుంబానికి సమకూర్చిన పది వేల రూపాయల నగదును శనివారం ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మర్రి అబ్బయ్య, ఉయ్యాల నరేష్, నడిపెల్లి గోపాల్, నకిరేకంటి వెంకన్న, సాగర్ల రాములు, రూపని ఎల్లయ్య, మిర్ర రమేష్, మర్రి అశోక్, జనపాల గోపాల్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టౌన్ : పెన్షనర్ల అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పెన్షనర్ల సంఘం జిల్లా కార్యదర్శి జెల్లా శ్రీశైలం డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పెన్షనర్ల భవన్‌లో జరిగిన మండల శాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హెల్త్ కార్డులపై అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యం అందేలా చూడాలన్నారు. అనంతరం పుట్టిన రోజు జరుపుకుంటున్న పెన్షనర్లు రాములు, లక్ష్మయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు గజవెల్లి సత్యం, కార్యదర్శి యాదవాసుదేవ్, జెల్లా పుల్లయ్య, ఎన్.రంగయ్య, చక్రపాణి, కేశవాచారి, రమేష్, మహబూబ్‌హుసేన్, జి.వెంకటయ్య, ఎన్.రఘునాథం, మణెమ్మ, రవిప్రసాద్, ప్రతాప్, శంకర్‌రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణంలోని శ్రీపాటిమీది భక్తాంజనేయస్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవచనం, ధ్వజారోహణం, హోమం నిర్వహించారు. నేడు(ఆదివారం) జయంతిని ఘనంగా నిర్వహించనున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ సందగళ్ల విజయసతీష్, ఆలయ అధ్యక్షుడు సందగళ్ల నాగరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి ఊడుగు రమేష్, ప్రతినిధులు మంచికంటి భాస్కర్, సోమవరపు సత్తయ్య, రాజేందర్, లింగస్వామి, గణేష్, రాజాచంద్ర, తదితరులు ఉన్నారు.